...గా అవుతుంది. జ్వరం తగ్గిస్తుంది.

దీని ఆకుల్ని వెచ్చచేసి కళ్ళకు కడితే,

నేత్ర రోగాలు పోతాయి. పచ్చి ఆకులు నమిలితింటే, పైత్యం, కడుపులో మంట, దాహం, వికారం తగ్గుతాయి.

కొత్తిమీరి ఆకుల కషాయంలో ...స్తుంది. నిద్రపట్టిస్తుంది.

దీని కషాయం పుక్కిలిపట్టి వుంచితే, నోటిపూత, పంటినొప్పి తగ్గించడానికి బాగా పనిచేస్తుంది.

దీని ఆకులు వేడిచేసి వ్రణాలు, గడ్డలకు కడితే, మానిపోతాయి.

కొత్తిమీరి ఆకులు వాసనచూపితే కానుపు కష్టమయ్యే స్త్రీకి సుఖప్రసవమయ్యే అవకాశం వుంది.

ఆరోగ్యం పెంపొందించే కొత్తిమీరను తరుచుగా మన ఆహారంలో వాడుకోవటం మంచిది.

...సరఫరా నిషేధంలో ఒకసారి మినహాయింపును ప్రకటించి పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేసింది. 1971 లో తూర్పు పాకిస్తాన్‌లో సైనిక మారణ హోమానికి అమెరికా తోడ్పాటు వుంటుందన్న ధైర్యం జనరల్ యాహ్యాఖాన్ ప్రదర్శించటానికి ఇది ప్రధాన కారణం. ఈ సైనిక మారణ హోమం చివరకు యుద్ధానికి దారి తీసింది.

1981 సంవత్సరం నుండి అమెరికా పాకిస్తాన్‌కు అత్యంత అధునాతన ఆయుధాలను సరఫరా చేసినపుడు భారతదేశం సోవియట్ యూనియన్‌పై అధికాధికంగా (ఆ)స్త్ర సవరణను ఒకసారి మినహాయించటం ద్వారా అమెరికా అణ్వాయుధాలుగల పాకిస్తాన్‌కు అణ్వాయుధాలను మోసుకొని వెళ్ళగల వ్యవస్థలను సరఫరా చేస్తుంది; ఇతర దేశాలలో టెర్రరిజాన్ని ప్రోత్సహించి; పెంచి పోషిస్తున్న అణ్వాయుధాలు గల పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధాలను సరఫరా చేయటానికి తీసుకోబడే ఎలాంటి చర్యవల్లనైనా ఉత్పన్నమయ్యే తీవ్రమైన పర్యవసానాల మంచి చెడులను అమెరికా జాగ్రత్తగా అంచనా వేయగలదని ఆశిద్దాం.

(రచయిత మాజీ ఎయిర్ కమాండర్, ప్రస్తుతం రక్షణవిషయాల అధ్యయన, పరిశోధనసంస్థ డైరెక్టర్–పయనీర్ సౌజన్యంతో)

ఈ వారం కథ

గాలితీసిన తిత్తి

...ఆటో యింటిముందు ఆగింది.

భార్యను బస్సెక్కించి వచ్చిన సదాశివం సరాసరి తన గదిలోకి వెళ్లాడు. పిల్లలిద్దరూ చదువుకుంటున్నారు. 'అన్నం వండాను. కూరకూడా అక్కడే వుంది' చదువుకుంటూనే కూతురు చెప్పింది.

శాంత పుట్టిల్లు చేరే దాక అత్తగారు బతికుంటే బాగుండును. ఆఖరి చూపైనా దక్కుతుంది అనుకున్నాడు సదాశివం. టెలిగ్రాం మళ్లీ చదువుకున్నాడు. సీరియస్...వెంటనే బయల్దేరు... అని వుంది. మనస్సు పరిపరివిధాల పోయింది. మాతృవిహీనుడైన తనను అత్తగారు ఆదరభావంతో చూసింది. ఎన్నడూ చులకనచేసి మాట్లాడలేదు ఆవిడ చూపిన ఆప్యాయతను గుర్తు చేసుకున్నాడు. ఆ రాత్రి అన్నం ముందు కూర్చున్నాడే కాని ముద్దమింగుడు పడలేదు. పాత విషయాలు మనస్సుని ఆక్రమించాయి.

రాత్రి ఎలాగో గడిచింది. తెల్లవారింది. తెల్లవారుజామునే లేచిన కూతురు అన్నం, కూర అన్నీ సిద్ధంచేసి తండ్రికి విడిగా వుంచింది. తానూ తమ్ముడూ భోజనం చేసి పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

సదాశివం పూజకు కూర్చున్నాడు. పూలసజ్జలో పువ్వులులేవు. లేచివెళ్లి పువ్వులు కోసుకువచ్చి మళ్లీ పూజకు కూర్చున్నాడు. రెండు నిమిషాలకు కాలింగ్ బెల్ మోగింది. మళ్లీ విఘ్నం. వెళ్లి చూశాడు. 'ఏంబాబూ, కూరలేమన్నా కావాలేమో కనుక్కోండి' కూరలమ్మాయి అడిగింది.

'నేనిప్పుడు పూజలో వున్నాను. రేపురా' అంటూ విసుదిరిగాడు. 'అమ్మగారు లేరా?' విడిచిపెట్టలేదు కూరలమ్మాయి. విసుక్కుంటూనే 'వాళ్ల అమ్మగారికి సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తే వూరికి వెళ్లింది. నిన్నరాత్రి' అని సదాశివం సమాధానం చెప్పాడు. 'పాపం, పెద్దమ్మగారు నోట్లో నాలుకలేని వారండి. ఎలా వున్నారో యేమిటో...' అని సానుభూతి ప్రకటించింది ఆపునప్పుడు – అంటూ వీధి తలుపు వెయ్యబోయాడు సదాశివం. 'ఇప్పుడెలా వుంటో. మళ్లీ టెలిగ్రాం వచ్చిందా బాబుగారూ...?' 'నేనూ అందుకోసమే ఎదురు చూస్తున్నా. మనస్సు మనస్సులో లేదు' అని వీధి తలుపువేసి మందిరం వద్దకు వెళ్లాడు.

ప్రతినిత్యం పారాయణం చేసే, సుందర కాండ చదవడం మొదలుపెట్టాడు. మళ్లీ టెలిగ్రాం వచ్చిందా అంటూ కూరలమ్మాయి అడిగిన ప్రశ్న మనస్సులో మెదిలింది. అవును...జరక్కూడనిది జరిగి వుంటే టెలిగ్రాం వచ్చేదే. రానందుకు సంతోషించాడు. అయినా మనస్సు సుందరకాండ మీదలేదు. చదువుతున్న పుస్తకం మూసివేశాడు. కాసేపు ధ్యానమైనా చేద్దామనుకున్నాడు. కళ్లు మూసుకున్నాడు.

'సార్...సార్...' వీధిలోంచి పిలుపు విన వచ్చింది.

'వచ్చే... వచ్చే'

'టెలిగ్రాం...'

సదాశివానికి శ్వాస ఆగిపోయినట్టయింది. అమంగళమేదో సంభవించినట్టు భావించాడు. ఆదుర్దాగా వీధి తలుపు తెరిచాడు. టెలిగ్రాం అందుకుని చదివాడు. గండం గడిచింది–చదువుకుని అమ్మయ్యా అనుకున్నాడు.

'సంతకంసార్.'

'మరోలా అనుకోవద్దుబాబూ' అంటూ సంతకం పెట్టి యిచ్చాడు కాగితం.

మనస్సు కుదుటబడింది. మళ్లీ అంతరాయం కలగకముందే పూజ ముగించడం మంచిదనుకున్నాడు. పారాయణం ప్రారంభించాడు. ఆఫీసుకి టైమవుతోందన్న ఆందోళన ఒక వైపు; పారాయణం సవ్యంగా సాగడంలేదన్న చింత ఒక వైపు. అందువల్ల త్వరత్వరగా చదవసాగాడు. ఆ తొందరలో తడబడిపోయాడు. తప్పులు దొర్లిపోతున్నాయి. చదవడం ఆపివేశాడు. ఇంతలో గోడ గడియారం తొమ్మిది కొట్టిన సవ్వడి చెవులలో పడింది. అంతే. సదాశివం గుండెలో రైళ్లు పరిగెత్తసాగాయి. రామకోటిరాయాలి. భోజనం చెయ్యాలి. తలుపులన్నీ – ముఖ్యంగా దొడ్డితలుపు – వెయ్యాలి. కొన్నిటికి తాళాలు పెట్టాలి. భోజనం చెయ్యాలని కూర్చున్నాడు. ఒక ముద్ద నోట్లో పెట్టుకున్నాడు. అప్పుడు గుర్తుకి వచ్చింది. దేవుడికి నైవేద్యం పెట్టని విషయం. హారతి చూపినప్పుడైనా అది గుర్తుకి రానందుకు తన్ను తాను నిందించుకున్నాడు. చెయ్యి కడుక్కుని పటిక బెల్లంముక్కల డబ్బా చూశాడు. అది అయ్యవారి నట్టిల్లుగా వుండడంతో విసుక్కున్నాడు. పంచదార నైవేద్యం పెట్టాడు. వెంటనే మహాపచారం చేసినట్లుగా భావించాడు. తాను ఒక ముద్ద తిన్న తర్వాత దేవుడికి నైవేద్యం పెట్టడమా! అది అపచారం కాక మరేమవుతుంది? ఆ భావం కలిగిన మరుక్షణమే, కంచంలో పెట్టుకున్న అన్నాన్ని గిన్నెలో కుమ్మరించి, కూరను కూరగిన్నెలో వుంచి, కంచం కడిగి బోర్లించాడు. మాటి మాటికి భార్య గుర్తుకి వచ్చింది. ఆవిడ ఒక్కరోజు యింట్లో లేక పోయేసరికి, దేవుడు కూడా పస్తుండవలసి వచ్చింది. తాను స్నానం చేసి మందిరం వద్దకు వచ్చేసరికి పూలసజ్జలో పువ్వులుండేవి. హారతి పళ్లెంలో కర్పూరం వుండేది. పటిక బెల్లం ముక్కలు విడిగా ఒక చిన్న పళ్లెంలో వుండేవి. మందిరం ముందు బియ్యప్పిండితో వేసిన ముగ్గు కనులవిందు చేసేది. ఒక్కరోజులో ఎంత మార్పు!

తు.చ తప్పకుండా భార్య అన్నీ అమర్చడం వల్లనే తాను పూజాదికం సక్రమంగా చేయగలిగానని అప్పుడనుకున్నాడు సదాశివం. ఇన్నాళ్లుగా మెచ్చుకున్న తన సంకల్పబలాన్ని తానే సంశయించాడు. ఇంటిపనులతో సతమతమై పోతున్న సహోద్యోగుల్ని పరిహసించడం అవివేకమనుకున్నాడు. మళ్లీ భార్య గుర్తుకి వచ్చింది సదాశివానికి.

నేను నిష్ఠా గరిష్ఠుణ్ణి అనీ తన భార్యకు వంటిల్లే స్వర్గమనీ అతని అభిప్రాయం. ఇప్పుడది తలక్రిందులయింది. వంటింటి పనులేకాక తన విధుల్ని కూడా ఆమె సక్రమంగా నిర్వర్తించడం వల్లనే తన నిష్ఠకు భంగం వాటిల్లలేదనే అసలు విషయం గ్రహించాడు. దాంతో అతని అహం పటాపంచలయింది. భార్యపట్ల గౌరవాభిమానాలు కలిగాయి. ఆవిడ వల్ల కుటుంబ సభ్యులందరికీ మేలుకలుగుతోంది. మరి తన నిష్ఠ వల్ల? తనకు తప్ప మరెవరికీ లాభం కలగడంలేదని అనుకున్నాడు.

ఆఫీసుకి బయలుదేరాడు సదాశివం. చేరుకునేసరికి పదిదాటింది. ఎన్నడూ ఆలస్యంగా రాని సదాశివం ఆలస్యంగా రావడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. పక్కసీటులోని సహోద్యోగి మందహాసం చేస్తూ అడిగాడు!

'ఏమిటి యివ్వాళ్ల విశేషం?'

'నిన్నటిదాకా నా అహంకారం గాలి నింపిన తిత్తి. ఇవ్వాళ్ల గాలి తీసిన తిత్తి'. అన్నాడు సదాశివం నవ్వుతూనే. అర్థంకాక ఆ సహోద్యోగి అతని వంక చూశాడు!